నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

**తొలి హరిత హైడ్రోజన్ ప్లాంట్**

భారతదేశంలో ఉక్కు రంగంలో తొలి హరిత హైడ్రోజన్ ప్లాంట్ హర్యానాలో ప్రారంభించారు. ప్రపంచంలో ఈ తరహా పరిశ్రమ మొదటిది. ఏటా 2700 మెట్రిక్ టన్నుల కార్బన్ ఉద్గారాలను తగ్గించేందుకు ఉద్దేశించింది ఇది. అలాగే 54,000 టన్నుల కార్బన్ ఉద్గారాలను రానున్న రెండు దశాబ్దాల్లో తగ్గిస్తుంది.

nipuna
Every Wednesday Free Supplement
07.
13 మార్చి 2024
పేజీలు 8

# వన్ ఆఫ్ సెవెంటీ యాక్ట్ దేనికి సంబంధించింది?




1. ప్రభుత్వ విధానానికి సంబంధించి సరైన అంశం?
   1) ఎల్లప్పుడూ ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబిస్తుంది
   2) ఎల్లప్పుడూ చట్ట పరిధిలోనే పనిచేస్తుంది
   3) ఎల్లప్పుడూ రాజకీయ చట్రంలోనే పనిచేస్తుంది
   4) ఎల్లప్పుడూ ఉద్యోగుల సామర్థ్యంపై ఆధారపడుతుంది
2. కింది స్టేట్‌మెంట్స్‌లో సరైనవి?
   ఎ. ఇంగ్లండ్‌లో 1834లో అమల్లోకి వచ్చిన పూర్ లా సాంఘిక సంక్షేమానికి జీవత్వాన్ని కల్పించింది
   బి. అమెరికాలో సంభవించిన మహా ఆర్థిక మాంద్యం సాంఘిక సంక్షేమ రంగాన్ని గొప్ప మలుపు తిప్పింది
   సి. పాశ్చాత్య దేశాల ఆలోచనా విధానం, భావజాల ప్రభావంతో దేశంలో 19వ శతాబ్దంలో సాంఘిక సక్షేమం ఒక ఉద్యమంగా ప్రారంభమైంది
   1) ఎ సరైనది, బి తప్పు
   2) ఎ, బి సరైనవి, సి తప్పు
   3) ఎ, బి, సి సరైనవి 4) ఎ, బి, సి తప్పు
3. అభివృద్ధి పూర్వక సాంఘిక సంక్షేమ నమూనా ప్రకారం సమాజంలో సంస్థాగత మార్పును సాధించేందుకు ప్రయత్నించినప్పుడు అనివార్యంగానే సాంఘిక సంక్షేమం అభివృద్ధిగా రూపాంతరం చెందుతుందని పేర్కొన్న సామాజిక శాస్త్రవేత్త?
   1) కులకర్ణి 2) ఏఆర్ దేశాయ్
   3) ఎంఎస్ఏ రావు 4) విలియం వైజర్
4. సరికాని అంశాన్ని గుర్తించండి?
   1) భారతదేశంలో కేంద్ర ప్రభుత్వ స్థాయిలో సాంఘిక సంక్షేమ వ్యవహారాలను సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ నిర్వహిస్తుంది
   2) సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ పేరును 1985లో ప్రతిపాదించారు
   3) సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ పరిధిలో షెడ్యూల్డ్ కులాలు, ఇతర వెనుకబడిన తరగతులు కొనసాగుతున్నాయి
   4) సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ సాంఘిక సంక్షేమానికి ప్రధాన ఆధారంగా కొనసాగుతుంది
5. కింది స్టేట్‌మెంట్స్‌లో సరైనవి?
   ఎ. బ్రిటిష్ భారత రాజ్యాంగ చట్టం-1935 ప్రకారం అణగారిన వర్గాలకు రాష్ట్ర, కేంద్ర శాసనసభల్లో కల్పించిన రిజర్వేషన్లు 1937 నుంచి అమల్లోకి వచ్చాయి
   బి. భారత ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల ఉత్తర్వు 1936లో మొదటిసారిగా బ్రిటిష్ ఇండియాలోని షెడ్యూల్డ్ కులాల జాబితాను రూపొందించారు
   1) ఎ సరైనది, బి తప్పు
   2) ఎ తప్పు, బి సరైనది
   3) ఎ, బి తప్పు 4) ఎ, బి సరైనవి
6. ఏ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం 1990లో జాతీయ షెడ్యూల్డ్ కులాలు, తెగల కమిషన్‌ను ఏర్పాటు చేశారు?
   1) 65 2) 66 3) 67 4) 68
7. 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశ జనాభాలో షెడ్యూల్డ్ కులాల జనాభా శాతం?
   1) 16.6 2) 16.9 3) 17.6 4) 17.9
8. రాజ్యాంగ నిబంధన, అంశాలను జతపర్చండి.

| | |
|---|---|
| ఎ. 330 | 1. షెడ్యూల్డ్ కులాలు, తెగలకు శాసనసభల్లో రిజర్వేషన్లు |
| బి. 332 | 2. షెడ్యూల్డ్ కులాలు, తెగలకు లోక్‌సభలో రిజర్వేషన్లు |
| సి. 338 | 3. రాష్ట్రపతి షెడ్యూల్డ్ కులాలను గుర్తించడం |
| డి. 341 | 4. షెడ్యూల్డ్ కులాలు, తెగల కోసం ప్రత్యేక అధికారి నియామకం |

   1) ఎ-1, బి-2, సి-3, డి-4
   2) ఎ-4, బి-2, సి-1, డి-2
   3) ఎ-2, బి-1, సి-4, డి-3
   4) ఎ-3, బి-4, సి-2, డి-1
9. జాతీయ సఫాయి కర్మచారీల ఆర్థికాభివృద్ధి కార్పొరేషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
   1) 1996, జనవరి 24
   2) 1997, జనవరి 24
   3) 1998, జనవరి 24
   4) 1999, జనవరి 22
10. తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, తెగల కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 2014 2) 2016
    3) 2018 4) 2020
11. మాధ్యమిక, ఉన్నత, సెకండరీ పాఠశాలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో చదివే షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు హాస్టళ్లను నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పథకం?
    1) డా. బీఆర్ అంబేద్కర్ ఛాత్రావాస్ యోజన
    2) బాబు జగ్జీవన్‌రామ్ ఛాత్రావాస్ యోజన
    3) బాల గంగాధర్ తిలక్ ఛాత్రావాస్ యోజన
    4) ఛత్రపతి సాహు మహరాజ్ ఛాత్రావాస్ యోజన
12. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1996లో నియమించిన జస్టిస్ రామచంద్రరాజు కమిషన్ అధ్యయనం చేసిన అంశం?
    1) షెడ్యూల్డ్ కులాలకు ఆర్థిక, రాజకీయ భద్రతను కల్పించడం
    2) షెడ్యూల్డ్ కులాల్లో ఉన్న సంచార కులాలకు విద్య, ఉద్యోగాల కల్పన
    3) షెడ్యూల్డ్ కులాలకు రాజకీయ, రిజర్వేషన్ల కల్పన
    4) షెడ్యూల్డ్ కులాల ఉపవర్గీకరణ
13. కింది స్టేట్‌మెంట్స్‌లో సరైనవి?
    ఉ. 1989లో ఏర్పాటు చేసిన జాతీయ షెడ్యూల్డ్ కులాల ఆర్థికాభివృద్ధి కార్పొరేషన్ ద్వారా కన్సెషనల్ లోన్స్ రూపంలో ఆర్థిక సహాయాన్ని పేదరిక రేఖకు దిగువన ఉన్న (గ్రామీణ ప్రాంతాల్లో రూ.81,000, పట్టణాల్లో రూ.1,03,000) షెడ్యూల్డ్ కులాల కుటుంబాలకు అందిస్తున్నారు
    బి. 1989లో రూపొందించిన జాతీయ షెడ్యూల్డ్ కులాలు, తెగల (అకృత్యాల నిరోధక) చట్టం స్థానంలో నూతన చట్టాన్ని (షెడ్యూల్డ్ కులాల (అకృత్యాల నిరోధక) చట్టం) 2018లో రూపొందించారు
    1) ఎ సరైనది, బి తప్పు
    2) ఎ తప్పు, బి సరైనది
    3) ఎ, బి తప్పు 4) ఎ, బి సరైనది
14. షెడ్యూల్డ్ కులాల జనాభా 50 శాతం పైబడి ఉన్న గ్రామాల్లో వారి సమగ్ర అభివృద్ధి కోసం అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకం?
    1) ప్రధాన మంత్రి ఆదర్శ్ గ్రామ్ యోజన
    2) ప్రధాన మంత్రి దళిత్ గ్రామ్ యోజన
    3) ప్రధాన మంత్రి దళిత్ సమృద్ధి యోజన
    4) ప్రధాన మంత్రి జన్‌జీవన్ సమృద్ధి యోజన
15. జీవన్‌ధార్ ఫౌండేషన్ (2005)కు సంబంధించి సరైన అంశం?
    1) దళితులు, ఆదివాసీ గిరిజనులు అణగారిన వర్గాల కోసం అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థ
    2) దళితులు, వితంతువులు, నిరుద్యోగులు, వెనుకబడిన తరగతులు, అసంఘటిత రంగంలోని కార్మికుల సంక్షేమం, అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ముంబయి కేంద్రంగా పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థ
    3) దళితులు, గిరిజనులు, మైనారిటీలు ఇతర వెనుకబడిన తరగతులు, మహిళల సంక్షేమం కోసం, మహాత్మాగాంధీ ఆశయాల సాధన కోసం అహ్మదాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థ
    4) దళితులు, మైనారిటీలు, బాలలు ట్రాన్స్‌జెండర్ల సంక్షేమం కోసం, జ్యోతిరావు పులే ఆశయాల సాధన కోసం పూనా కేంద్రంగా పనిచేస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థ
16. 2016లో పంజాబ్‌లోని లూథియానాలో ఏర్పాటు చేసిన జాతీయ షెడ్యూల్డ్ కులాలు, తెగల హబ్ లక్ష్యం?
    1) షెడ్యూల్డ్ కులాలు, తెగలకు చెందిన నిరుద్యోగులకు శిక్షణ అందించి ఉపాధిని కల్పించడం
    2) షెడ్యూల్డ్ కులాలు, తెగల ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు వృత్తిపరమైన మద్దతు అందించడం
    3) షెడ్యూల్డ్ కులాలు, తెగలకు చెందిన మహిళలకు చేతివృత్తుల్లో సాంకేతిక శిక్షణను అందించి ఉపాధిని కల్పించడం
    4) షెడ్యూల్డ్ కులాలు, తెగలకు చెందిన విద్యార్థులకు ఇంటర్మీడియట్ నుంచి వృత్తిపరమైన శిక్షణను అందించి ఉపాధిని కల్పించడం
17. కింది స్టేట్‌మెంట్స్‌లో సరైనవి?
    ఎ. ఆఫ్రికా ఖండం తర్వాత ప్రపంచంలో అత్యధిక గిరిజన జనాభా దేశంలో ఉంది
    బి. 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో అధికారికంగా గుర్తించిన తెగల సంఖ్య 705
    1) ఎ సరైనది, బి తప్పు
    2) ఎ తప్పు, బి సరైనది
    3) ఎ, బి తప్పు 4) ఎ, బి సరైనవి
18. జతపర్చండి. 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో గిరిజన జనాభా విస్తరణ

| రాష్ట్రం | శాతం |
|---|---|
| ఎ. రాజస్థాన్ | 1. 10.08 |
| బి. మధ్యప్రదేశ్ | 2. 8.86 |
| సి. ఒడిశా | 3. 8.55 |
| డి. గుజరాత్ | 4. 14.69 |
| ఇ. మహారాష్ట్ర | 5. 9.20 |

    1) ఎ-1, బి-2, సి-3, డి-4, ఇ-5
    2) ఎ-5, బి-4, సి-3, డి-2, ఇ-1
    3) ఎ-2, బి-4, సి-5, డి-3, ఇ-1
    4) ఎ-3, బి-2, సి-1, డి-4, ఇ-5
19. జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల్లో గిరిజన సంక్షేమానికి ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని పేర్కొంటున్న రాజ్యాంగ నిబంధన?
    1) 163 2) 164
    3) 165 4) 166
20. కింది స్టేట్‌మెంట్స్‌లో సరైనవి గుర్తించండి?
    ఎ. భారత రాజ్యాంగంలోని నిబంధన 342లో ఒక సామాజిక సమూహాన్ని షెడ్యూల్డ్ తెగగా రాష్ట్రపతి గుర్తించడానికి పాటించే క్రమపద్ధతిని వివరించారు
    బి. భారత రాజ్యాంగంలోని నిబంధన 366 లో షెడ్యూల్డ్ తెగ అనే పదాన్ని నిర్వచించారు
    సి. భారత రాజ్యాంగంలోని నిబంధన 244 లో పేర్కొన్న 6వ షెడ్యూల్డ్ ప్రకారం అసోం, మేఘాలయ, మిజోరం, మణిపూర్ రాష్ట్రాల్లోని గిరిజన ప్రాంతాల పాలన కొనసాగుతుంది
    1) ఎ సరైనది, బి, సి తప్పు
    2) ఎ, బి సరైనవి, సి తప్పు
    3) ఎ తప్పు, బి, సి సరైనవి
    4) ఎ, బి, సి తప్పు
21. దేశంలో గిరిజనాభివృద్ధికి సంబంధించి పంచశీల సిద్ధాంతాన్ని (ఏకీకృత సిద్ధాంత) ప్రతిపాదించింది ఎవరు?
    1) వెరియర్ ఎల్విన్
    2) జవహర్‌లాల్ నెహ్రూ
    3) హైమన్ డార్ఫ్ 4) ఎడ్మండ్ లీచ్
22. ఏ పంచవర్ష ప్రణాళిక కాలంలో గిరిజన ఉప ప్రణాళికను ప్రారంభించారు?
    1) 4 2) 5 3) 6 4) 7
23. కింది వాటిలో సరికాని అంశాన్ని గుర్తించండి?
    1) గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ సమాచారం ప్రకారం దేశంలో 217 సమగ్ర గిరిజనాభివృద్ధి ఏజెన్సీల (ఐటీడీఏ)ను, 259 మాడిఫైడ్ ఏరియా డెవలప్‌మెంట్ ఏజెన్సీలను, 75 ప్రాచీన గిరిజన సమూహాలను గుర్తించారు
    2) గిరిజనులను ఏకాంతంగా (జాతీయ పార్క్ మాదిరిగా) అభివృద్ధి చెందించాలని జవహర్‌లాల్ నెహ్రూ ప్రతిపాదించాడు
    3) దేశంలోని 28 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో 5వ షెడ్యూల్ ప్రకారం గిరిజన ప్రాంతాలను పరిపాలిస్తున్నారు
    4) గిరిజనుల సామాజిక, విద్య, ఆర్థిక, ఆరోగ్య పరిస్థితుల అధ్యయనం కోసం 2013లో రాయ్ బర్మన్ కమిటీని ఏర్పాటు చేశారు
24. గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసిన సంవత్సరం?
    1) 1998 2) 1999
    3) 1997 4) 1996
25. దేశంలో గిరిజన భూముల అన్యాక్రాంత సమస్య పరిష్కారానికి 1960లో ఏర్పాటు చేసిన కమిషన్?
    1) ప్రొ. వర్జీనియస్ జాక్సా కమిషన్
    2) ఎన్ దేబర్ కమిషన్
    3) వెరిమర్ ఎల్విన్ కమిషన్
    4) కల్నల్ రాజ్‌నాథ్ శిండే కమిషన్
26. కింది స్టేట్‌మెంట్స్‌లో సరైనవి గుర్తించండి?
    ఎ. 89వ రాజ్యాంగ సవరణ చట్టం 2003 ప్రకారం 2004లో జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్‌ను ఏర్పాటు చేశారు
    బి. షెడ్యూల్డ్ ప్రాంతాలకు పంచాయతీరాజ్ వ్యవస్థ విస్తరణ చట్టాన్ని (పీఈఎస్ఏ-పెసా) 1998లో రూపొందించారు
    1) ఎ సరైనది, బి తప్పు
    2) ఎ తప్పు, బి సరైనది
    3) ఎ, బి సరైనవి
    4) ఎ, బి తప్పు
27. వన్ ఆఫ్ సెవెంటీ (1/70) యాక్ట్ దేనికి సంబంధించింది?
    1) గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన
    2) గిరిజన ప్రాంతాల్లో గిరిజన భూముల అన్యాక్రాంతాన్ని అరికట్టడం
    3) గిరిజన ప్రాంతాల్లో అడవుల పరిరక్షణ
    4) గిరిజన ప్రాంతాల్లో అటవీ ఉత్పత్తుల సేకరణ
28. 1987లో ఏర్పాటు చేసిన గిరిజన సహకార మార్కెటింగ్ అభివృద్ధి సమాఖ్య ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
    1) భోపాల్ 2) రాయ్‌పూర్
    3) హైదరాబాద్ 4) న్యూఢిల్లీ
29. డా. రాజేంద్రప్రసాద్, శ్రీనారాయణ్ ఝా బిహార్‌లోని గిరిజన ప్రాంతాల్లో సేవలను అందించడం కోసం 1940లో ఏర్పాటు చేసిన సంస్థ?
    1) సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ
    2) సర్వెంట్స్ ఆఫ్ ట్రైబల్ సొసైటీ
    3) సర్వెంట్స్ ఆఫ్ ఆదివాసీ సొసైటీ
    4) సర్వెంట్స్ ఆఫ్ నిరంకారీ సొసైటీ
30. కింది పథకాలు, సంవత్సరాలను జతపర్చండి?

| | |
|---|---|
| ఎ. రోష్నీ పథకం | 1. 2019 |
| బి. వనబంధు కల్యాణ్ యోజన | 2. 2018 |
| సి. గిరి వికాస్ | 3. 2014 |
| డి. గిరిబాల వికాస్ | 4. 2013 |

    1) ఎ-1, బి-2, సి-3, డి-4
    2) ఎ-3, బి-4, సి-1, డి-2
    3) ఎ-2, బి-1, సి-2, డి-1
    4) ఎ-4, బి-3, సి-1, డి-2

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-2, | 2-3, | 3-1, | 4-2, |
| 5-4, | 6-1, | 7-1, | 8-3, |
| 9-2, | 10-3, | 11-2, | 12-4, |
| 13-1, | 14-1, | 15-2, | 16-2, |
| 17-4, | 18-3, | 19-2, | 20-2, |
| 21-2, | 22-2, | 23-1, | 24-2, |
| 25-2, | 26-1, | 27-2, | 28-4, |
| 29-1, | 30-4. | | |

**నూతనకంటి వెంకట్**
పోటీ పరీక్షల నిపుణులు
ఆర్గనైజింగ్ సెక్రటరీ
గ్రూప్-1 అధికారుల సంఘం
9849186827

